సాక్షి రంగారెడ్డి

బుధవారం । 13 । నవంబర్ । 2024



పాఠశాలే భవిష్యత్‌కు పునాది

పాఠశాల స్థాయిలోనే బంగారు భవిష్యత్‌కు పునాది వేసుకోవాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు అన్నారు. 8లో ▸



కార్మికుల సంక్షేమానికి కృషి

కల్లు గీత కార్మికుల సంక్షేమాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. 8లో ▸



డేటా సేకరించాలి

సర్వేలో దివ్యాంగుల వివరాలు సేకరించాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు భుజంగరెడ్డి కోరారు. 8లో ▸

న్యూస్‌రీల్

సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి



కేశంపేటలో సర్వేను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి

కేశంపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని జెడ్పీసీఈఓ కృష్ణారెడ్డి అన్నారు. కేశంపేటలో జరుగుతున్న సకుటుంబ సర్వేను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్లు తప్పులు లేకుండా వివరాలు సేకరించాలని, గ్రామాల్లో ప్రతి ఇంటినీ సర్వే చేయాలని సూచించారు. సర్వే సమయంలో ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలన్నారు. సర్వే చేసిన రికార్డులను ఆన్‌లైన్ చేసేందుకు ఉపయోగించే కంప్యూటర్ రూంను పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది రవీందర్‌రెడ్డి, ప్రకాష్, నర్సింలు, ఏఈ (పీఆర్) నర్సింగ్‌రావు తదితరులు ఉన్నారు.

సర్వే సక్రమంగా నిర్వహించాలి

జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్



ఉప్పరిగూడలో సర్వేను పరిశీలిస్తున్న డీపీఓ సురేష్ మోహన్

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సర్వేను సజావుగా జరిగేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ పేర్కొన్నారు. మండలంలోని ఉప్పరిగూడలో మంగళవారం ఆయన పర్యటించారు. ముందుగా గ్రామంలోని కంపోస్టు యార్డు, పల్లె ప్రకృతివనంను పరిశీలించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న సర్వే తీరును పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శి ఎక్కడ అని ప్రశ్నించారు. ముందస్తు సమాచారం లేకుండా విధులకు హాజరు కాకపోవడంపై పంచాయతీ కార్యదర్శి రిషిక నేతకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అడిగినంత ఇచ్చాం.. అయినా కూలుస్తారా..?

- ఆదిబట్లలో అక్రమ నిర్మాణాల కూల్చివేత
- టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీసిన బిల్డర్లు



అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

ఇబ్రహీంపట్నం రూరల్: 'అడిగినంత ఇచ్చుకున్నాం.. అండగా ఉంటామన్నారు.. అయినా మా ఇళ్లను కూలుస్తారా' అంటూ బిల్డర్లు అధికారులను అడ్డుకున్నారు. ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని టీసీఎస్ ఎదురుగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారి అబీబ్‌ఉన్నీసాబేగం ఆధ్వర్యంలో కూల్చివేశారు. అనుమతులు జీప్లస్ టూ తీసుకొని బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని అధికారులు కొరడా ఝులిపిస్తుండగా జేసీబీకి ఓ మాజీ ఉద్యోగి అడ్డు తగిలాడు. ‹మీ కమిషనర్ మా వద్ద రూ.రెండు లక్షలు ముడుపులు తీసుకున్నాడు. మళ్లీ మీకేం కావాలి.. మీకు లంచం ఇవ్వనందుకే కూల్చివేస్తున్నారా› అంటూ టౌన్‌ప్లానింగ్ అధికారిని నిలదీశారు. మరోచోట కూడా ఇలాంటి సంఘటనే ఎదురైంది. ఇప్పటికే కలిశాం కదా మళ్లీ తమను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి డబ్బులు ఇచ్చారో వారినే అడగండి అంటూ టీపీఓ సమాధానం ఇచ్చారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే సహించేది లేదని హెచ్చరించారు.

చేవెళ్ల మార్కెట్ యార్డులో రైతులు ఆరబెట్టిన మొక్కజొన్న



అమ్మలేక.. ఆగలేక!

తర్జనభర్జనలో అన్నదాతలు

రైతు పండించిన ప్రతి గింజనూ కొంటాం.. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.. దళారులను నమ్మి మోసపోవద్దు.. ప్రభుత్వం ఏర్పాటు చేసే సెంటర్లలోనే ధాన్యం విక్రయించండి.. అంటూ ఆర్భాటంగా ప్రకటించింది. కానీ క్షేత్రస్థాయిలో అన్నదాతలకు మాత్రం తిప్పలు తప్పడం లేదు.

- జాడలేని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు
- విధిలేక ప్రైవేటు వ్యాపారుల చెంతకు..
- అవసరాల కోసం వారు చెప్పిన ధరకే విక్రయం
- ఆందోళనలో వరి, పత్తి, మొక్కజొన్న రైతులు

చేవెళ్ల: రైతులు పండించిన పంటల దిగుబడులు వస్తున్నా చేవెళ్ల డివిజన్‌లో ఇప్పటి వరకు ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించలేదు. పత్తి, మొక్కజొన్న చేతికి వచ్చిన రైతులు కొనుగోలు కేంద్రాల జాడ లేకపోవటంతో ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. విధిలేక వారు చెప్పిన ధరలకే విక్రయిస్తున్నారు. నిల్వ చేసుకునేందుకు స్థలం లేక ఆరబెట్టి ప్రైవేటు వ్యాపారులకు అమ్మేస్తున్నారు. సగానికిపైగా రైతులు ఇలా తమ దిగుబడులను విక్రయించారు. డివిజన్‌లో ఈఏడాది 3,590 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. దాదాపు 20వేల నుంచి 30వేల క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తాయని అధికారులు అంచనాలు వేశారు. దీనికి అనుగుణంగా కేంద్రాలు లేకపోవడంతో వ్యాపారులకు విక్రయిస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలు లేక..

పత్తి దిగుబడులు ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే నిల్వ చేసుకునే వీలు లేని రైతులు నేరుగా అమ్ముకునే అవకాశం ఉంటుంది. కొనుగోలు కేంద్రాలు లేకపోవటంతో ప్రైవేటు వ్యాపారులకు విక్రయించేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. ప్రభుత్వ మద్దతు ధర మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.2,225 కాగా ప్రైవేటులో కూడా ఈసారి మద్దతు ధరకంటే ఎక్కువగా, అదేస్థాయి ప్రైవేటు వ్యాపారులు అందిస్తున్నారు. పత్తి పంటకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7,250 ఉంటే ప్రైవేటులో రూ.6వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

వ్యాపారులు చెప్పిన ధరకే..



నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. దిగుబడి వచ్చింది. అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు లేవు. ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తే ఆరబెట్టాలని చెప్పడంతో మార్కెట్ యార్డులో ఆరబెట్టాను. నాలుగురోజులుగా కాపాలా ఉంటున్నాను. వ్యాపారులు చెప్పిన ధరకే అమ్ముకోవాల్సి వస్తోంది.

– మల్లేశ్, రైతు, చేవెళ్ల

అమ్మేందుకు ఎదురుచూపులు



ఈ ఏడాది రెండున్నర ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. ప్రస్తుతం పంట దిగుబడి వచ్చింది. అమ్ముకునేందుకు చూస్తున్నా. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఎక్కడా లేకపోవటంతో ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. వ్యాపారి వచ్చి చూసుకొని ధర నిర్ణయిస్తాడు. అప్పటి వరకు వేచి చూడాలి. కొనుగోలు కేంద్రాలు ఉంటే మంచి ధర చెల్లిస్తారు.

– ఎస్. వెంకయ్య రైతు, చేవెళ్ల

త్వరలో ఏర్పాటు



మొక్కజొన్న, పత్తి పంటలకు సంబంధించి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రైతులకు త్వరలోనే అందుబాటులోకి వస్తాయి. మద్దతు ధర ప్రైవేటులో కూడా ఎక్కువగా ఉండటంతో అధికారులు ఈ కేంద్రాల ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

– పెంటయ్యగౌడ్, మార్కెట్‌కమిటీ చైర్మన్, చేవెళ్ల

దళారుల చేతుల్లోకి ధాన్యం

యాచారం: వరి కోతలు ప్రారంభమై పక్షం రోజుల దాటినా కొనుగోళ్ల జాడే లేకుండా పోయింది. మండలంలోని నందివనపర్తి, చింతపట్ల, మంతన్‌గౌరెల్లి, యాచారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వ్యవసాయ శాఖ నిర్ణయించింది. రెండు రోజుల క్రితం డీఆర్‌డీఓ శ్రీలత చింతపట్ల, నందివనపర్తి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఇంకా మంతన్‌గౌరెల్లి, యాచారం గ్రామాల్లో ప్రారంభించాల్సి ఉంది. ఈ వానాకాలం మండలంలోని 24 గ్రామాల్లో 4,120 ఎకరాల్లో రైతులు వరి పండించారు. వ్యవసాయ శాఖ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో 20 శాతానికి పైగా ధాన్యం దళారుల చేతుల్లోకి వెళ్లిపోయింది.

నాణ్యత పేరుతో తిరకాసు

ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాల పేరుతో ఇబ్బందులు పెడుతారనే అపవాదు ఉంది. అందుకే రైతులు ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పండించిన ధాన్యాన్ని వెంటనే డబ్బులిచ్చే దళారులకే విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్ గ్రేడ్-ఎ రకం ధాన్యానికి రూ. 2,320, సాధారణ రకం రూ. 2,300గా నిర్ణయించారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ధాన్యంలో తేమ-17 శాతం, మట్టి పెళ్లలు, రాళ్లు-1 శాతం, చెత్త, తాలు-1 శాతం, చెడిపోయిన, రంగుమారిన మొలకెత్తి, పురుగు తిన్న ధాన్యం- 5 శాతం, పూర్తిగా తయారు కాని, ముడుచుకుపోయిన ధాన్యం-3 శాతం ఉంటేనే నిర్ణయించిన ధర చెల్లిస్తామని తిరకాసు పెడుతుంటారు. నాణ్యతా ప్రమాణాలతో తీసుకెళ్లినా సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడతారు. అందుకే దళారులకు క్వింటాల్‌కు రూ.1,850 నుంచి రూ.2 వేల లోపే విక్రయిస్తుంటారు. పలు గ్రామాల్లో ఇప్పటికే వేలాది క్వింటాళ్ల ధాన్యాన్ని ఇప్పటికే అమ్ముకున్నారు. సర్కార్ ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం శాపంగా మారింది.

దళారులకే విక్రయించా



పక్షం రోజుల క్రితం వరి పంటను కోసాను. క్వింటాల్‌కు రూ.2 వేల చొప్పున 25 క్వింటాళ్ల ధాన్యాన్ని దళారులకే విక్రయించాను. పొలం వద్దకే వచ్చి ధాన్యం తీసుకెళ్లారు. అదే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో పలు రకాల నాణ్యతల పేరుతో ఇబ్బందులు పెడతారు.

– ముత్యాల చంద్రారెడ్డి, రైతు, నానక్‌నగర్

సౌకర్యాలు కల్పిస్తున్నాం



రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తెస్తేనే సరైన మద్దతు ధర పొందొచ్చు. కేంద్రాల వద్ద ధాన్యాన్ని ఎండబెట్టడానికి సౌకర్యాలు కల్పిస్తున్నాం. దళారులకు విక్రయించి నష్టపోవద్దు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి.

– రవినాథ్, మండల వ్యవసాయాధికారి, యాచారం



నందివనపర్తిలో ధాన్యం తూకాన్ని పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి రవినాథ్

గ్రూప్-3 నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

ఇబ్రహీంపట్నం రూరల్: ఈ నెల 17,18 తేదిల్లో జరిగే గ్రూప్- 3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం పోలీస్, నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 17న రెండు పేపర్లు ఉంటాయని తెలిపారు. ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండో పేపర్ ఉంటాయన్నారు. 18న ఉదయం మూడో పేపర్ ఉంటుందన్నారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు అనుమతిస్తారన్నారు. 9.30 తర్వాత వస్తే అనుమతించేది లేదన్నారు. పరీక్షలకు జిల్లాలో 56,394 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఫ్లయింగ్‌స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖాపరమైన అధికారులు, నోడల్ అధికారులు చేయాల్సిన పనులను వివరించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. సమావేశంలో నోడల్ అధికారి రామారావు, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌రూమ్ పరిశీలన

ఇబ్రహీంపట్నం: గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూంను అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ మంగళవారం పరిశీలించారు. పోలీసులకు పలు సూచనలు చేశారు. పరీక్షలకు మండల పరిధిలో 20 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 14 వేల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ప్రశ్నపత్రాలు ఈనెల 15న రానున్న నేపథ్యంలో వాటిని భద్రపరిచేందుకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో స్ట్రాంగ్‌రూంను ఏర్పాటు చేస్తున్నారు. ప్రశ్నపత్రాలు రాగానే స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచి, ఆ గదిని సీల్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆమె పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి ప్రశ్నాపత్రాలు భద్రపరిచే గదిని పరిశీలించారు.

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కొత్తకుర్మ సత్తయ్య

తుర్కయంజాల్: రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య కోరారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కోహెడలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు ఉచితంగా బస్తాలను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, తుర్కయంజాల్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంగానే కాదు ఎమ్మెల్యేగానూ ఫెయిల్

- ఫార్మాసిటీపై రేవంత్‌రెడ్డి స్పష్టతనివ్వాలి
- రైతులను ఇబ్బంది పెట్టి రాక్షసానందం
- భూ బాధితుల సమావేశంలో ఎమ్మెల్యే సబితారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు: ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో రైతులతో పాటు అధికారులు బాధపడుతున్నారని, రేవంత్‌రెడ్డి సీఎంగానే కాదు ఎమ్మెల్యేగా కూడా ఫెయిల్ అయ్యారని స్థానిక ఎమ్మెల్యే సబితారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ 8 నెలల పాలనలో రైతులను ఇబ్బంది పెట్టి రాక్షసానందం పొందుతున్నారన్నారు. మండల పరిధిలోని అగర్‌మియాగూడలో మాజీ సర్పంచులు ఈ.భూపాల్‌రెడ్డి, ఎస్.నారాయణ, రైతులు ఎస్.శ్రీకాంత్, డి.సుధాకర్‌రెడ్డి, లిక్కి జంగారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో మంగళవారం ఫోర్త్ సిటీ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులకు మద్దతుగా హాజరైన సబితారెడ్డి మాట్లాడుతూ.. ఫోర్త్‌సిటీ పేరుతో రియల్ వ్యాపారం చేసుకోవడానికే 300 అడుగుల రహదారి చేపడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతులు నష్టపోవద్దనే ఉద్దేశంతో అప్పట్లో ప్రతిపాదించిన వంద అడుగుల రోడ్డును నిర్మించలేదన్నారు. శ్రీశైలం రహదారి నుంచి నేరుగా ఫార్మాసిటీలోకి రోడ్డును వేశామన్నారు. శ్రీశైలం రహదారిని 8 వరుసలుగా విస్తరించనున్నారని, ఆ రోడ్డుతో పాటు గతంలో నిర్మించిన 200 అడుగుల రహదారి ఉందన్నారు. అన్ని వైపులా అక్కడికి చేరుకునేలా రహదారులు ఉండగా కొత్తగా 300 అడుగుల రహదారి ఎందుకని ప్రశ్నించారు. ఆ రహదారి నిర్మాణంతో 2 వేల రైతు కుటుంబాలు రోడ్డున పడనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాము తుక్కుగూడ నుంచి నేషనల్ హైవే మీదుగా మెట్రో నిర్మించాలని గతంలో తలపెడితే ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి దాన్ని మార్చి రైతులకు ఇబ్బందులు కలుగజేస్తున్నాడని దుయ్యబట్టారు. ఓ వైపు ఫార్మాసిటీ రద్దు చేశామని బయట చెబుతున్నారని, మరోవైపు కోర్టులో మాత్రం రద్దు చేయలేదని చెబుతున్నారన్నారు. ఫార్మాసిటీ రద్దు చేశారా లేక కొనసాగిస్తున్నారా? అనే విషయాన్ని ముందు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో అధికారులపై కోపంతో రైతులు చేసిన దాడి కాదని, అది సీఎంపై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. 300 అడుగుల రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి భూమి ఇవ్వాలని సబితారెడ్డి డిమాండ్ చేశారు. భూసేకరణ అడ్డుకునేలా అవసరమైతే రైతుల తరఫున న్యాయస్థానానికి వెళ్తామన్నారు. అనంతరం భూసేకరణకు వేసిన మార్కింగ్‌ను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, వైస్ చైర్మన్ జి.విజేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, మాజీ సర్పంచులు గోపాల్‌రెడ్డి, గణేశ్, దేవేందర్, సీనియర్ నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డి, దరశరథ, రేవంత్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, ఆనంద్, వెంకటేశ్‌గౌడ్, సదానంద్‌గౌడ్, సామ య్య, దర్శన్ రెడ్డి, కొండల్‌రెడ్డి, రామకృష్ణ, రైతులు బీరప్ప, జగన్‌మోహన్‌రావు, జంగయ్య, ఐలయ్య, యాదమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.



దివ్యాంగుల డేటా సేకరించాలి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు భుజంగరెడ్డి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న దివ్యాంగులు

షాద్‌నగర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో దివ్యాంగుల వివరాలు సేకరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు భుజంగరెడ్డి కోరారు. ఈ సందర్భంగా మంగళవారం జాతీయ వేదిక నాయకులు ఆర్డీఓ సరితకు వినతిపత్రం అందజేశారు. అనంతరం భుజంగరెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ చట్టంలో 21 రకాల వైకల్యాలను ప్రభుత్వం గుర్తించినట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే పత్రంలో దివ్యాంగుల వివరాలు సేకరిస్తున్నప్పటికీ అవి సమగ్రంగా లేవని అన్నారు. సర్వేలో 21 రకాల కేటగిరీలను విస్మరించడం దురదృష్టకరమన్నారు. సర్వేలో ప్రతి వైకల్యానికి ఓ కోడ్ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అట్టి కోడ్‌లను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు చేగూరి శేఖర్‌గౌడ్, అబ్బె సంతోష్, మంగలి మల్లేష్, గౌసియా, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలే భవిష్యత్‌కు పునాది



విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ కృష్ణంరాజు

యాచారం: పాఠశాల స్థాయే బంగారు భవిష్యత్‌కు పునాది వేసుకోవాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు పేర్కొన్నారు. పీఎస్ పరిధిలోని కుర్మిద్ద ఉన్నత పాఠశాల విద్యార్థులతో మంగళవారం ఆయన సమావేశమైనారు. మత్తు పదార్థాలకు బానిస కావద్దని, సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికంగా ఫోను చూడవద్దని, పుస్తకాల పఠనం చేయాలని ఆశించారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తేజంరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సర్వేలో ఎస్సీ మాదిగగా నమోదు చేయండి'

షాద్‌నగర్ రూరల్: ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో ఎస్సీ మాదిగగా నమోదు చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహా ఆ కులస్తులకు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. కుల సర్వేను చేపట్టేందుకు గ్రామాలకు వస్తున్న ఎన్యుమరేటర్లు సర్వే వివరాలు నమోదు చేస్తున్న ఫాంలో ఎస్సీ మాదిగ అని నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. సర్వే చేస్తున్న కొందరు ఎన్యుమరేటర్లు కులం వివరాలను సేకరిస్తూ ఉపకులం విషయంలో పెన్నుతో కాకుండా పెన్సిల్‌తో రాస్తున్నారని తెలిపారు. ఎస్సీ మాదిగ కులానికి చెందిన వారు సర్వే ఫాంలో మాదిగ కులానికి కేటాయించిన 31 కోడ్‌ను కచ్చితంగా నమోదు చేసుకోవాలని సూచించారు.

నేడు చేవెళ్లకు మంత్రి కోమటిరెడ్డి

చేవెళ్ల: రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బుధవారం మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు అల్లంపల్లి వీరేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ముడిమ్యాల, వయా రావులపల్లి, మేడిపల్లిల మీదుగా ప్రొద్దటూరు గేట్ వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, జిల్లా అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొంటారని వివరించారు.

నృత్య పోటీల్లో చిన్నారుల ప్రతిభ



ప్రదర్శనలో భవ్యశ్రీ

అబ్దుల్లాపూర్‌మెట్: భద్రాది జిల్లా పాల్వంచలో జరిగిన జాతీయ స్థాయి నృత్య కళా పదర్శన పోటీల్లో పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం లక్ష్మారెడ్డిపాలెంలో ఉన్న మైత్రీ కుటీర్ కాలనీకి చెందిన చిన్నారులు ప్రతిభ కనబర్చారు. కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన చిన్నారి జాగృతి సబ్ జూనియర్ విభాగంలో మొదటి స్థానంలో నిలవగా, సీనియర్ విభాగంలో భవ్యశ్రీ ద్వితీయ స్థానం, గ్రూప్ పదర్శనలో శ్రీవల్లి, ఆరాధ్య, భవ్యలు మూడో స్థానాల్లో నిలిచి బహుమతులు పొందినట్లు మైత్రి నృత్య నికేతన్ డైరెక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో పాటు విజయలక్ష్మిని కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, కాలనీవాసులు అభినందించారు.

ప్రణాళికతో ప్రక్షాళన

మూసీపై 'మురుగు నీటి శుద్ధి' కేంద్రాలు

- ఇప్పటికే దీనిపై ఐదు ఎస్టీపీలు
- తుది దశలో మరో ఐదింటి నిర్మాణాలు
- మరో మూడింటికి టెండర్ల ఆహ్వానం





నాగోలులో నిర్మించిన ఎస్టీపీ

సాక్షి, సిటీబ్యూరో: మూసీ ప్రక్షాళనలో భాగంగా మురుగు నీటి శుద్ధి కోసం ముందస్తు ప్రణాళిక సిద్ధమవుతోంది. జలమండలి ఇప్పటికే వంద శాతం మురుగు నీటి శుద్ధిలో భాగంగా మూసీ నదిపై మురుగు నీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నిర్మాణాలను చేపట్టింది. మహా నగర పరిధిలోని మురుగు నీరు 80 శాతానికిపైగా మూసీలో చేరుతోంది. మిగిలిన 20 శాతం స్థానిక చెరువుల్లో కలుస్తోంది. నదీ పరీవాహకం పొడవునా.. ఇరువైపులా మురుగు మూసీలో కలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ అర్బన్ ఆగ్లోమెరేషన్ పరిధిలో రోజువారీగా 2,815 ఎంఎల్డీల మురుగు నీరు ఉత్పన్నమవుతోంది. జీహెచ్ఎంసీ పరిధిలో 1,650 ఎంఎల్డీలు ఉండగా.. మురుగు నీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) ద్వారా 714.30 ఎంఎల్డీల మురుగు నీటిని శుద్ధి చేసి మూసీలోకి వదులుతున్నారు. మరోవైపు రోడ్లపై ఉండే చెత్తా చెదారం, ఇసుక, కంకర వంటి నిర్మాణ సామగ్రి, వాహనాలు కడిగిన నీరు, వ్యాపారులు పారబోసే వ్యర్థాలు కూడా మురుగు నీటిలో కలిసి మూసీలోకి చేరుతున్నాయి. ఈ నీటిని శుద్ధి చేసే సామర్థ్యం ప్రస్తుతం పరిమితంగా ఉన్న ఎస్టీపీలకు లేకపోవడంతో సరిపడా ఎస్టీపీల నిర్మాణాలకు సిద్ధమైంది. రెండేళ్ల క్రితం మూసీపై అయిదు ఎస్టీపీల నిర్మాణం చేపట్టగా, అందులో ఒకటి పూర్తయింది. మిగిలిన నాలుగు నిర్మాణ చివరి దశలో ఉన్నాయి.

ఇప్పటికే..

ప్రస్తుతం మూసీ పరీవాహక పరిధిలో అంబర్‌పేట (339 ఎంఎల్డీలు), నల్ల చెరువు (30 ఎంఎల్డీ), నాగోల్ (172 ఎంఎల్డీ), అత్తాపూర్- (51 ఎంఎల్డీ) అత్తాపూర్-2 (23 ఎంఎల్డీ)ల సామర్థ్యం గల ఎస్టీపీలు ఉన్నాయి. రెండేళ్ల క్రితం అంబర్‌పేటలో (212.5 ఎంఎల్డీ), నల్ల చెరువు (86.5 ఎంఎల్డీ), నాగోల్ (320 ఎంఎల్డీ), అత్తాపూర్‌లో (64 ఎంఎల్డీ), అత్తాపూర్-2లో (41 ఎంఎల్డీ) సామర్థ్యం గల ఎస్టీపీల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అందులో నల్లచెరువు ఎస్టీపీ ప్రారంభానికి నోచుకోగా మిగిలిన నాలుగు నిర్మాణ, ట్రయల్ దశలో ఉన్నట్లు జలమండలి అధికారులు చెబుతున్నారు.

తాజాగా మరో మూడింటికి టెండర్లు

మూసీ ప్రక్షాళనలో భాగంగా ఈ నదిపై మరో మూడు మురుగునీటి శుద్ధి కేంద్రాలను నిర్మించనున్నారు. నదీ పరీవాహక పరిధిలో సంగం బాపూఘాట్ వద్ద 34.5 ఎంఎల్డీ, నల్ల చెరువు వద్ద 36.5 ఎంఎల్డీలు, నార్సింగ్ వద్ద 34.5 ఎంఎల్డీ సామర్థ్యం గల మురుగు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి టెండర్లను ఆహ్వానించారు.

మూసీలో కలవకుండా..

గ్రేటర్‌లోని జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ మధ్య సుమారు 972.00 ఎంఎల్‌డీ సామర్థ్యం గల 39 ఎస్టీపీలను నిర్మించి మురుగు నీరు మూసీలో కలవకుండా కట్టడి చేసేందుకు కసరత్తు కొనసాగుతోంది. అమృత్ 2.0లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇస్తూ రూ.3,849 కోట్లు మంజూరు చేసింది. ఎస్టీపీలను మూడు ప్యాకేజీల్లో నిర్మించి మురుగును మూసీలో కలవకుండా చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.64 కోట్లతో ఒక ఎస్టీపీ, హామ్ పద్ధతిలో రూ.1,878 కోట్లతో ప్యాకేజీ-1లో 16 ఎస్టీపీలు, రూ.1906 కోట్లతో ప్యాకేజీ-2లో 22 ఎస్టీపీలను నిర్మించనుంది. తాజాగా మరో 22 ఎస్టీపీలకు టెండర్లు ఆహ్వానించారు. మరో 17 ఎస్టీపీలకు టెండర్లు ఆహ్వానించాల్సి ఉంది.

కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

అత్తాపూర్: మున్సిపాలిటీల్లోని పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. శాస్త్రీపురం డివిజన్ పరిధిలో రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమావేశాన్ని రాఘవేంద్ర కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని, అప్పటి వరకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా మున్సిపల్ కార్మికులకు ప్రతి నెలా ఒకటో తారీకు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి టి.ఆనంద్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ జ్ఞానేశ్వర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D&B- ఫార్మసీ, D.Ed(ఉర్దూ), B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc (నర్సింగ్), GNM. * చివరి అవకాశం. 8866977112 [HA-16453]

Real Estate

HOUSE FOR SALE

■ హయత్‌నగర్, మునగనూరు బ్యాంక్ కాలనీలో 200 చ॥గ॥ S/F 1600 SFT కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. త్రాగునీరు, డ్రైనేజి కూడా కలదు. కేవలం 95L. 9849688626 [HA-2949]

PLOT FOR SALE

■ VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ, బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, AP CRDA ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర: 91218 84889 [B-103]

■ ఇస్నాపూర్@పటాన్ చెరువులో 64 లక్షలకే/ 150Sqd ప్లాట్, 85లక్షలకే - 2BHK విల్లాస్ 94 లక్షలకే 3BHK విల్లాస్. HMDA-RERA & బ్యాంక్‌లోన్‌తో కలవు. Ph: 9000014424 [H-62]

■ 13499/-కే గ॥ HMDA అప్రూవ్డ్ కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కేయిన్స్ TCS ఏరోస్పేస్ దగ్గరలో న్యూ వెంచర్లో ప్లాటు. ఫోన్: 8309376230 [SCA24000625]

■ కేవలం 2,799/-కే గజం, యాదగిరి గుట్ట టెంపుల్ రాజాపేట్ రోడ్ నెమల, స్పాట్ రిజిస్ట్రేషన్ & EMI కలదు. Ph: 7842408719 [HA-8026]

■ 5 లక్షలకే 100 Sq.Yds. గ్రేటర్ విశాఖ GVMC వార్డు పరిధిలో లే అవుట్ ప్లాట్స్ 133, 200 Sq.Yds. కలవు. దగ్గరలో ఇల్లులు, బస్సులు. EMI కలదు. ఫోన్: 73864 14017, 70936 32399 [V- 823952]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్:9100329739 [800517]

BUSINESS OFFER

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618 [H-796650]

■ ఒకేసారి పెట్టుబడి; Rs. 1800/- నుండి Rs. 18000/- నెలకు ఆదాయం; Rs. 1800/- నుండి Rs. 18000/- మీ ఇంటి వద్ద నుండే వీక్లీ పేమెంట్స్ ఫ్రీ ట్రైనింగ్. ఆన్‌లైన్ బిజినెస్; Ph: 9959484628 [HA-16454]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Jason Raj Akepogue R/o 301, Jyothi Splendour, H.No.8-3-1100/1, Srinagar Colony, Hyderabad - 500073 have changed my minor daughter's name from Trinity Akepogue to Trinity Kaira Akepogue. [HA-39100]

■ I, Dammala Venkataranjit Kumar, S/o Brahmananda Rao Dammala, 3-2-6-3, RI Roddu, Kashiveedhi, Allur, Nellore, Andhrapradesh. I have changed my Father's Name as Dammala Venkata Brahmanandarao [HA-06046]

Wanted

■ పర్మినెంట్ కార్ డ్రైవరు. ముషీరాబాద్, అంబర్‌పేట్ సరౌండింగ్ వారు కావలెను. అనుభవాన్ని బట్టి జీతం. వెంటనే సంప్ర॥ 9248009435, 36 [HA-14760]

■ శివకార్తికేయ హోంకేర్‌లో వృద్దులను, పేషెంట్లను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, ఫుడ్. జీ: 18K. ఫోన్: 9912011899, 9912011499 [SCA24000626]

■ రియల్ ఎస్టేట్ Co.HYD, కోకాపేట్, శంకర్‌పల్లిలో విల్లాస్/ప్లాట్స్ సేల్స్‌కై మార్కెటింగ్ Exe. కావలెను. జీ/కమీషన్ + 2వీలర్ + రూం+భో ఫ్రీ, నె॥లక్ష రూ॥. ఫ్రెష్/Exp. ఫోన్: 7416396781 [HA-16464]

■ సికింద్రాబాద్ తాడ్ బండ్ పెట్రోల్ బంక్ కొరకు క్యాషియర్స్ & బాయ్స్ కావలెను. జీతం 14000/- రోజుకి 100/- భత్య, రూం ఫుడ్ ఫ్రీ వసతి. 9949822338 [SCA24000583]

■ వంట, ఇంటిపని పిల్లలను పేషెంట్స్‌ని చూసుకోవడానికి కేర్ టేకర్స్ పంపబడును. 6309807798, 9121099519 స్త్రీ/పు వర్కర్స్ కావలెను. [SCA24000611]

■ మర్చంట్ నేవీలో, cruise shipsలో ఖాళీలు. పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు, విభాగం అన్ని డిపార్ట్‌మెంట్స్. వ:18-27, Qly: 10th & అబోవ్, లాయిడ్స్ మ్యారిన్ సర్వీసెస్. Pvt. Ltd. Hyd, T.G, కోయంబత్తూర్ (TN) ఫోన్: 7893682065 [SCA24000630]

■ రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్‌కు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers only) 9032882395 [HA-1164]

■ అర్జెంట్‌గా KPHB, ఉప్పుగూడ, ఉప్పరపల్లి ప్రాంతంలో సేల్స్ బాయ్స్/గర్ల్స్ కావలెను. మంచి అవకాశం. సంప్ర : 8106734546 [SCA24000590]

■ పెద్దఅంబర్‌పేట్ చుట్టు ప్రక్కల మార్కెట్లలో ఆనియన్స్ 4pm to 9pm అమ్ముటకు లేడీస్ కావలెను. Q:6th - ఇంటర్ పాస్/ఫెయిల్. ఫోన్: 9030980056 [SCA24000624]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692 [M-1253914]

■ సిట్టింగ్ జాబ్స్: రిసెప్షన్, వీడియో ఎడిటర్లు, టైపింగ్, కలెక్షన్, ఆ-బాయ్స్, న్యూస్ రీడర్స్, యాంకర్స్, డ్రైవర్లు, ITI, డిప్లొమా, BE B.Tech, MBA, సూపర్ "వైజర్, హెల్పర్స్ జీ: 12-25K ఫ్రీ హాస్టల్. 9505261777 [H-783601]

■ Wanted experienced Front office executives with computer knowledge for our hotel at Aram Ghar 'x' road. Salary Rs. 20,000/- Contact: 9849055552/ 9849597677 [HA-06045]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

షాబాద్: పేకాట స్థావరంపై ఎస్ఓటీ పోలీసులు దాడి చేయడంతో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. వివరాలలోకి వెళ్తే.. షాబాద్ మండల పరిధిలోని సోలీపేట్ గ్రామంలో మంగళవారం రాత్రి ఎస్ఓటీ పోలీసులు, స్థానిక పోలీసులతో కలిసి పక్కా సమాచారంతో పేకాట స్థావరంపై దాడి చేయడంతో 5 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.24 వేల నగదు, 4 సేల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

తాండూరు రూరల్: సీఎం సహాయ నిధి పేదలకు వరమని మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన జగ్గప్ప కుమారుడు అభిరామ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈమేరకు సీఎంఆర్ఎఫ్ రూ.44 వేల చెక్కును హైదరాబాద్‌లో ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి సీఎం సహాయ నిధితో ఆపన్నహస్తం అందిస్తుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

శంషాబాద్: రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దషాపూర్ గ్రామ పరిధిలో సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి (54) రోడ్డు దాటుతుండగా కారు ఢీ కొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం

కార్యకర్తల సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇబ్రాం శేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న ఇబ్రాం శేఖర్

తాండూరు టౌన్: రానున్న పంచాయతీ ఎన్నికల్లో బహుజనులు సత్తా చాటాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్, బడంగ్‌పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ పేర్కొన్నారు. మంగళవారం తాండూరులో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజనులు రాజ్యాధికారం కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతోనే ప్రజల వైపు నిలబడి బీఎస్పీ పోరాటం చేస్తోందన్నారు. రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బీఎస్పీ అధిక స్థానాలు గెలిచేందుకు నిరంతర కృషి చేయాలన్నారు. బహుజనులను ఏకం చేసి, బడుగు బలహీన వర్గాల నాయకులను గెలిపించాలన్నారు. అనంతరం బీఎస్పీ నూతన కమిటీని ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్, జిల్లా ఇన్‌చార్జి సయ్యద్ అమీర్, జిల్లా అధ్యక్షుడు ఉదయ్, ఉపాధ్యక్షుడు బాల్‌రాజ్, కార్యదర్శులు సువర్ణ, నవీన్, తాండూరు అధ్యక్షుడు నరేందర్, నాయకులు ప్రవీణ్, అమ్జద్ అలీ, రమేష్, శ్రీనివాస్, కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎయిర్‌పోర్టు సీఈఓ ప్రదీప్ ఫణికర్ తదితరులు

శంషాబాద్: జీఎంఆర్ చిన్మయ విద్యాలయంలో జరిగిన ఖేల్ మిలన్ పోటీలు సోమవారం ముగిశాయి. జాతీయస్థాయి చిన్మయ విద్యాలయాల మధ్యన జరిగిన ఈ పోటీల్లో వందలాదిమంది విద్యార్థులు ఖోఖో పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు సీఈఓ ప్రదీప్ ఫణికర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యతోపాటు క్రీడల్లో విద్యార్థులు ఆసక్తి కనబర్చాలని జీఎంఆర్ స్పోర్ట్స్ సీఈఓ పి.కె.ఎస్.వి. రాజు సూచించారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలకు, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు బహుతులు ప్రదానం చేశారు.

న్యాయవాదిపై కత్తితో దాడి

గాయపర్చి ఫోన్ ఎత్తుకెళ్లిన ఆగంతకులు

ఖైరతాబాద్: ఐమాక్స్ థియేటర్ సమీపంలో వాకింగ్‌కు వెళ్తున్న ఓ న్యాయవాదిపై ఇద్దరు వ్యక్తులు కత్తితో దాడి చేశారు. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఖైరతాబాద్ ఇందిరానగర్‌లో ఉండే ఆవుల కళ్యాణ్ వంశీకర్ అడ్వొకేట్, బీజేపీ లీగల్ సెల్ సభ్యులుగా ఉన్నాడు. మంగళవారం ఉదయం 5.30 గంటల ప్రాంతంలో వాకింగ్ కోసం తన పెంపుడు కుక్కను తీసుకొని ఐమాక్స్ ఎదురుగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నుంచి మింట్ కాంపౌండ్ వైపుకు బయల్దేరాడు. గజ్జలమ్మ టెంపుల్ ముందుకు రాగానే గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి కళ్యాణ్ ముందు ఆపారు. వెనుక కూర్చున్న వ్యక్తి దిగి దగ్గరకు వచ్చి ఏ బ్రీడ్ డాగ్ అంటూ మాటలు కలిపాడు. మీరెవరు అని అడుగుతుండగానే..ఆ వ్యక్తి అకస్మాత్తుగా కత్తి తీసి దాడి చేశాడు. ఎడమచేతిపై రెండు చోట్ల, ఛాతిపై, నడుం, వీపు మీద గాయాలయ్యాయి. ఈ దాడి క్రమంలోనే ఆగంతకులు కళ్యాణ్ ఫోన్ తీసుకొని పారిపోయారు. చికిత్స నిమిత్తం కళ్యాణ్‌ను మొదట గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఆ తర్వాత లక్డీకాపూల్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు 309(4)(6) సెక్షన్ల కింద కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. దాడి చేసిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేస్తున్నారు. కాగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కళ్యాణ్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు పరామర్శించారు. కళ్యాణ్‌పై దాడి చేసిన నిందితులను పోలీసులు వెంటనే పట్టుకోవాలని, సంఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

పాదచారి నడిచేలా!

ప్రైవేటు ఏజెన్సీలకు ఎఫ్ఓబీల నిర్వహణ

- టెండర్లు పిలిచిన జీహెచ్ఎంసీ



సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ నగరంలో ఎన్నో ఫుట్ ఓవర్ బ్రిడ్జీ (ఎఫ్ఓబీ)లు ఉన్నాయి. కానీ.. పాదచారులు వాటిని వినియోగించుకోవడం లేదు. నిర్వహణ లోపం, చెత్తా చెదారం పేరుకుపోయి ఉండటం, పరిశుభ్రత అన్నది కానరాకపోవడం ఇందుకు కారణం. అన్నింటికీ మించి లిఫ్టులు లేక, ఉన్న ప్రాంతాల్లో అవి పని చేయక.. ఎంతో ఎత్తు వరకు నిచ్చెన మెట్లు ఎక్కాల్సి, దిగాల్సి రావడం. అన్ని మెట్లు ఎక్కి అలసిపోయే బదులు నడిచేందుకు చోటు లేని ప్రాంతాల్లో సైతం రోడ్డు డివైడర్‌ను దూకడానికైనా సిద్ధపడుతున్న వారే ఎక్కువగా ఉన్నారు. దీంతో పాదచారులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకని కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఎఫ్ఓబీలను వినియోగించుకునేవారు లేక వెలవెలబోతున్నాయి.

ప్రైవేటుకు నిర్వహణ..

ఎట్టకేలకు విషయం అర్థమైన జీహెచ్ఎంసీ ఎఫ్ఓబీల నిర్వహణను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా ఎఫ్ఓబీల ఎస్కలేటర్లు, ఎలివేటర్ల నిర్వహణ కోసం ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లను ఆహ్వానించింది. ఎస్కలేటర్లు, ఎలివేటర్లు లేని ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేసి నిర్వహించాల్సి ఉంటుంది.

నిర్వహణలో భాగంగా..

ప్రజలు వినియోగించుకునేలా ఎఫ్ఓబీలను వాడుకలోకి తెచ్చేందుకుగాను నిర్వహణ చేపట్టే ఏజెన్సీలు వాటిని ప్రజలు సునాయాసంగా వినియోగించుకునేలా ఉంచాలి. అందుకుగాను క్రమం తప్పకుండా తనిఖీలు చేసి అవసరమైన సరీ్వసింగులు, మరమ్మతులు చేయాలి. దెబ్బతిన్న స్పేర్ పార్ట్స్ స్థానే 24 గంటల్లోగా కొత్తవి అమర్చాలి. ప్రతి ఎఫ్ఓబీ వద్ద ఇద్దరు కేర్ టేకర్లను షిఫ్టు కొకరు చొప్పున నియమించాలి. వారు ఎఫ్ఓబీల క్యాబిన్లు శుభ్రంగా, సౌకర్యంగా ఉండేలా చూడాలి. ఎస్కలేటర్ల హ్యాండ్ రెయిల్స్, మెట్లు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఉండాలి. లైటింగ్ ఏర్పాట్లుండాలి. డిస్‌ప్లే పనిచేస్తుండాలి. పనిచేసే ఫోన్ ఉండాలి. సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉండాలి. సమస్యలు తలెత్తినప్పుడు సంబంధిత అధికారికి తెలియజేయాలి.

నగరంలో ఎఫ్ఓబీలున్న ప్రాంతాలు : పాతవి

అనూటెక్స్ (సైనిక్‌పురి), హెచ్‌పీ పెట్రోల్ బంక్ (రామంతాపూర్), నేషనల్ పోలీస్ అకాడమీ (రాజేంద్రనగర్), గగన్‌పహాడ్, మహవీర్ హాస్పిటల్, ఎన్ఎండీసీ (మాసాబ్‌ట్యాంక్), ఎన్టీఆర్ మార్గ్ (ట్యాంక్‌బండ్), గ్రీన్‌లాండ్స్ గెస్ట్ హౌస్, ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, ముఫకంజా కాలేజ్(బంజారాహిల్స్), భారతీయ విద్యాభవన్ స్కూల్ (ఫిల్మ్‌నగర్), వెల్స్‌ఫార్గో (ఖాజాగూడ), ఐఎస్‌బీ, ఐటీసీ కోహినూర్, మియాపూర్ క్రాస్‌రోడ్స్, ఆల్విన్ క్రాస్‌రోడ్స్(మదీనగూడ), మలేషియన్ టౌన్‌షిప్, కేపీహెచ్‌బీ-4 ఫేజ్, కళామందిర్(కేపీహెచ్‌బీ కాలనీ), ఐడీపీఎల్, మెట్టుగూడ, రైల్‌నిలయం, హైదరాబాద్ పబ్లిక్‌స్కూల్ (బేగంపేట).